క్లుప్తంగా

శ్రీరామ పాదుకా పట్టాభిషేకం హరికథా గానం

నల్లకుంట: హరికథా పితామహుడు ఆది భట్ల నారాయణ దాస, హరికథా కేసరి దివంగత నేతి లక్ష్మీనారాయణ భగవతుల శిష్య బృందం సంయుక్తాధ్వర్యంలో నల్లకుంట శంకర మఠం ప్రాంగణంలో నిర్వహిస్తున్న సంస్మరణ పూర్వక హరికథాగాన మహోత్సవాలు ఆహుతులను ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం సాయంత్రం శిఖామణి భాగవతారిణి శ్రీరామ పాదుకా పట్టాభిషేకం హరికథాగానంతో ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా తెలుగు విశ్వ విద్యాలయం నృత్య విభాగం అధిపతి డాక్టర్ వనజ హాజరై మాట్లాడారు.

చలివేంద్రం ప్రారంభం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం సీనియర్ నాయకులు జి.రఘుపాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్టీ బుచ్చిరెడ్డి, ఆర్.వీ.రమణరావు, ఎస్‌వీకే ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



ముషీరాబాద్: దంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని గాంధీ ఆసుపత్రి రిటైర్డ్ సర్జన్ డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో డాక్టర్ ఓఎస్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది బాలికలకు ఉచిత దంత పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి నోట్‌బుక్స్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నోటి శుభ్రత మన ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుందని దంతాలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచించారు. దంతాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ దేవరాజ్, డాక్టర్ అశోక్, డాక్టర్ కుసుమ భోగరాజు, డాక్టర్ అనిల్ తదితరులున్నారు.

నిత్య జనగణమన



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ ఎస్సీ మోర్చా అంబర్‌పేట కన్వీనర్ శివకుమార్

నల్లకుంట: నిత్య జనగణమన కార్యక్రమానికి బీజేపీ అంబర్‌పేట ఎస్సీ మోర్చా కన్వీనర్ శివకుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిత్య జనగణమన నిర్వాహకులు నేలంటి మధు, అతిథులు నల్లవెల్లి విజయేందర్ రెడ్డి, మల్లాది బిక్షపతియాదవ్, మల్లాది క్రాంతి, బందే ప్రజా శ్రీనివాస్, ఉపేంద్ర ప్రసాద్ దూబే తదితరులతో కలిసి శివకుమార్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత 300 రోజులకు పైగా రోజూ జాతీయ జెండాను ఎగుర వేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిలో జాతీయతా భావం, దేశ భక్తి పెరుగుతుందన్నారు.

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి అదృశ్యం

చిలకలగూడ : మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ హరీష్ తెలిపిన మేరకు.. సీతాఫల్‌మండికి చెందిన అలకపల్లి వేణు (47) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. కొన్నినెలలగా మతిస్థిమితం కోల్పోయాడు. ఈనెల 13న బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో భార్య సంధ్య శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

రైలుకిందపడి యువకుడి ఆత్మహత్య

సికింద్రాబాద్: అప్పులబాధ తాళలేక రైలుకింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మెదక్ జిల్లా జీడిపల్లికి చెందిన ఎర్ర నర్సింగరావు (21) ప్రైవేటు ఉద్యోగి. తాగుడుకు బానిసైన నర్సింగరావు తకను సెల్‌ఫోన్ కొనివ్వాలని తల్లితండ్రుతో గొడవ పడ్డాడు. వారు నిరాకరించడంతో మేడ్చల్–మనోహరాబాద్ రైల్వేస్టేషన్ల మధ్యకు చేరుకుని రైలుకిందపడి ఆత్యహత్య చేసుకుని మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.





రాంనగర్‌లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ప్రజాస్వామ్యానికి బాబా సాహెబ్ పునాదులు

- ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు



వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి బాబాసాహెబ్ బలమైన పునాదులు వేశారని పలువురు నేతలు కొనియాడారు. పలుచోట్ల నూతన విగ్రహావిష్కరణ చేయగా.. మరికొన్ని చోట్ల పేదలకు అన్నదానం, పండ్లు, జీహెచ్ఎంసీ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పలువురు మంత్రులు, ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రజా దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, వైఎస్ఆర్‌టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్. షర్మిల, సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎంపీ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు, చింతల రామచంద్రారెడ్డి, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగ్‌రావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు ఎర్రోళ్ల శ్రీనివాస్, మేడే రాజీవ్‌సాగర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం.నాగేష్‌ముదిరాజ్, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు శ్రీనివాస్‌రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు చింత సాంబమూర్తి, వివిధ దళిత సంఘాల నేతలు, స్థానిక కార్పొరేటర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. – అంబర్‌పేట/ ముషీరాబాద్ జోన్ బృందం



మోహన్‌నగర్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు



పటేల్‌నగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు



లింగంపల్లి చౌరస్తాలో అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



మంత్రితో కలిసి కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



వాల్మీకి సంఘం నాయకులు



తుల్జాభవన్‌లో దళిత శక్తి ప్రోగ్రామ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్



కాచిగూడలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి గోరఖ్ సింగ్



బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ కె.రవిచారి



అంబర్‌పేట్ బాపూనగర్‌లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు



బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్లు



అంబలి పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి



గోల్నాకలో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య



సత్యనగర్ కమ్యూనిటీహాల్ ఆవరణలో కార్పొరేటర్ సునీత



హరినగర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి తదితరులు



నివాళులర్పిస్తున్న రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్



ఫీవర్ ఆసుపత్రి ఆవరణలో ఆర్ఎంఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు



గాంధీనగర్‌లో కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ తదితరులు



కేవీపీఎస్ సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు సతీష్‌చందర్



ప్రొఫెసర్ కోదండరామ్, నర్సయ్య, మెరుగుశ్రీనివాస్‌యాదవ్‌లు




ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ తదితరులు



నాగమయ్యకుంటలో బీజేపీ సీనియర్ నేత సూర్యనారాయణశర్మ తదితరులు

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తి ముందస్తు అరెస్టు



చింటును అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

బంజారాహిల్స్: ఒక వర్గంపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తిని జూబ్లీహిల్స్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఎస్పీఆర్‌హిల్స్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకున్న చింటూ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసే క్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. గతంలో ఎస్ఆర్‌నగర్ పరిధిలో ఒక వర్గాన్ని ఉద్దేశించి చింటు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినందుకు పలు సెక్షన్ల కింద ఆయనకు ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ముందస్తు అరెస్ట్ చేసినట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

16న రాష్ట్రస్థాయి త్రోబాల్ ఎంపిక పోటీలు

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లోని బ్లూ బెల్స్ హైస్కూల్‌లో 33వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలురు, బాలికలకు త్రో బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధానకార్యదర్శి ఓదెలు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలో పాల్గొనేవారు ఏప్రిల్ 15, 2004 తర్వాత జన్మించిన వారు అర్హులు. ఎంపికైన జట్టును మే 12 నుంచి 14 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలో పాల్గొంటారని వివరించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



పరేడ్ నిర్వహిస్తున్న ఫైర్ ఆఫీసర్ ముస్తాఫా, సిబ్బంది

మలక్‌పేట: తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ వారోత్సవాలు శుక్రవారం మలక్‌పేట ఫైర్ స్టేషన్‌లో ప్రారంభించారు. ఫైర్ ఆఫీసర్ ఎండీ ముస్తాఫా ఫైర్ ఫ్లాగ్‌ను ఎగురువేశారు. స్మారక పరేడ్ నిర్వహించి 2022–23లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక అధికారులు ప్రవీణ్‌కుమార్ (ఢిల్లీ), వాసుదేవ్ సదాశివ్ (గోవా), నితిన్ సింగ్ రానా (ఉత్తరాఖండ్)లకు నివాళులర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈనెల 24 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని, స్కూళ్లు, షాపింగ్ మాల్స్, ఆసుపత్రిల్లో ఫైర్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తామని ఫైర్ ఆఫీసర్ ఎండీ ముస్తాఫా అన్నారు. కార్యక్రమంలో ఫైర్ మెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.